





# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
బుధవారం
28-02-2024

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## మార్చి 1న బీఆర్ఎస్
# ఛలో మేడిగడ్డ



### కాళేశ్వరం ప్రాజెక్టులన్నింటినీ సందర్శిస్తాం

- అక్కడి నుంచే కాంగ్రెస్ కుట్రలు బయటపెడతాం
- ఇష్టమైతే ఆ పార్టీ నాయకులూ రావచ్చు.. మా పార్టీ అధినేత కేసీఆర్ రారు
- కాళేశ్వరాన్ని కూల్చేందుకు సర్కార్ కుట్ర.. చిన్న సమస్యకే బద్నాంచేస్తున్నరు
- 10న కరీంనగర్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభ:కేటీఆర్

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి27:

"మేడిగడ్డ బ్యారేజీలో 84 పిల్లర్లు ఉంటే 3 మాత్రమే కుంగిపోయాయి. దాంతో బ్యారేజీ మొత్తం కొట్టుకుపోయినట్లు కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. మేడిగడ్డపై నుంచే వారి కుట్రలను బయట పెడ తాం. ప్రజలకు అసలు నిజాలు తెలియపరిచే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మార్చి 1న చలో మేడిగడ్డ కార్యక్రమం చేపట్ట నున్నాం" అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడిం చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. మిగతా 2లో..



## మగాడివైతే ఒక్క సీటైనా
# గెలిపించుకో
## కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్..

### రేవంత్ అల్లాటప్పాగా రాలేదు.. కార్యకర్తల కష్టంతో వచ్చాం..

- నువ్వేకాదు.. మీ అయ్య కూడా ఈ కుర్చీని తాకలేడు
- రాష్ట్రాన్ని దోచుకున్న మీకు ప్రజలు బుద్ధి చెప్పారు
- నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తే వారికి కడుపుమంట
- త్వరలో మెగా డీఎస్సీ.. మార్చి, ఏప్రిల్‌లో 7వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్: రేవంత్‌రెడ్డి
- చేవెళ్ల సభలో సీఎం ఆవేశపూరిత ప్రసంగం

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి 27:

'నువ్వు మగాడివైతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో మీ పార్టీకి ఒక్క సీటు గెలిపించి చూపించు" అని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ చేశారు. "నువ్వు వస్తావా? నీ అయ్య వస్తాడా? మా కార్యకర్తలు చూసుకుంటారు బిడ్డా" అంటూ హెచ్చరించారు. మంగళవారం చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. "బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే చెత్తవాగుడు వాగుతూ.. ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా, మేమెప్పుడు కూర్చుంటామా అని ఆలోచిస్తున్నారు. మిగతా 2లో..


## డ్రగ్స్ కేసు.. తెరపైకి
# టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్

- సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా



హైదరాబాద్ సిటీ, కెరటం న్యూస్-ఫిబ్రవరి27:

గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో మిగతా 2లో..



# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్

➤ వివరాలు 02లో..

## మూడు చోట్ల
# ఫార్మా విలేజెస్

- దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం అండ..
- బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

2



# త్వరలో మెగా డీఎస్సీ

- భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి
- ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంచాం
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి

2

## రుణమాఫీపై బహిరంగ
# చర్చకు రావాలి

- రూ.34 వేల కోట్ల రుణమాఫీ ఎలా చేస్తారు
- విజయసంకల్ప యాత్రలో ఈటెల రాజేందర్

వివరాలు 02లో..





# తెలంగాణలో బీజేపీకే అత్యధిక ఎంపీ స్థానాలు

- 17 ఎంపీ స్థానాల్లోనూ పోటీలో ఉంటాం..
- కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండే
- ఖమ్మంలో కమలం వికసించడం ఖాయం..
- బీజేపీ నేత డా.జీవీ
- విజయ సంకల్ప యాత్రతో బీజేపీలో నయా జోష్
- పలు చోట్ల ద్విచక్ర వాహన ర్యాలీలు

వివరాలు 02లో..


## ప్రజాహిత యాత్రపై
# రాళ్లదాడి

### బండి సంజయ్ యాత్రలో బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల బాహాబాహి

- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఉద్రిక్తత
- కరీంనగర్‌లో ఓడిపోతేరాజకీయ సన్యాసం తీసుకుంటా..
- కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే పొన్నం దానికి సిద్ధమా అంటూ సవాల్

సిద్దిపేట, కెరటం న్యూస్-ఫిబ్రవరి27:

**సిద్దిపేట జిల్లాలో కరీంనగర్ ఎంపీ** బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్ర ఉద్రిక్తతకు దారి తీసింది. బండి సంజయ్, మంత్రి పొన్నం మధ్య మాటల యుద్ధమే ఇందుకు కారణమని అంటున్నారు. ప్రజాహిత యాత్ర హుస్నాబాద్ మండలం రాములపల్లిలో కొనసాగుతుండగా కాంగ్రెస్ కార్య కర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. బండి దిష్టి'మ్మను దహనం చేసేందుకు కార్యకర్తలు యాత్రలోకి చొచ్చుకునిరాగా.. బీజేపీ నాయకులు వారిని అడ్డుకున్నారు. ఓ కార్యకర్తను బీజేపీ నాయ కులు చితకబాదారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, పో లీసులు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. మిగతా 2లో..



# మగాడివైతే.. ఒక్క సీటైనా గెలిపించుకో..

(మొదటి పేజీ తరువాయి..)

ఒకరేమో ఈ ప్రభుత్వం మూడు నెలలు ఉండదంటే.. మరొకరు ఆరు నెలలు ఉండదంటారు. ఆ సన్నాసులకు చెప్పదలచుకున్నా. ఎవడైనా ఈ ప్రభుత్వం ఉండదని మాట్లాడితే మా కార్యకర్తలు పట్టుకుని చెట్టుకు కట్టేసి కొడతారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి అని చెబితే కాంగ్రెస్‌కు మూడు సీట్లు కూడా వచ్చేవి కావని ఓ సన్నాసోడు అంటున్నాడు. కేటీఆర్‌కు ఈ వేదిక మీద నుంచే సవాల్ విసురుతున్నా. ఈరోజు నేనే సీఎం, నేనే పీసీసీ అధ్యక్షుడిని. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నీకు చేతనైతే, దమ్ముంటే, నువ్వు మగాడివైతే నీ పార్టీకి ఒక్క సీటు గెలిపించి చూపించు. మేం అల్లాటప్పా గాళ్లం కాదు. అయ్యని అడ్డుపెట్టుకుని కుర్చీ తీసుకోలేదు. జెండాలు మోసి, అక్రమ కేసులు ఎదుర్కొని, చర్లపల్లి జైల్లో మగ్గినా భయపడకుండా, లొంగకుండా నిన్ను నీ అయ్యను, నీ బావను బొందపెట్టి ఈ కుర్చీలో కూర్చున్నా. ఈ కుర్చీ ఇనాం కింద వచ్చిందో, అయ్య పేరుతో వచ్చిందో కాదు. నల్లమల అడవి నుంచి తొక్కుకుంటూ నీలాంటి వాళ్ల నెత్తిమీద కాళ్లు పెట్టి మా కార్యకర్తలు మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. ఇది మా కార్యకర్తల త్యాగం, పోరాటాల ద్వారా వచ్చింది. వారు మమ్మల్ని భుజాల మీద మోసినంత కాలం నువ్వు, మీ అయ్య మాత్రమే కాదు.. వాళ్ల దేవుడు కూడా ఈ కుర్చీని తాకలేరు.

కృష్ణానగర్‌లో బ్రోకర్ దందా కూడా పెట్టుకో..

సోషల్ మీడియా ఉంటే మేము గెలిచే వాళ్లమని కేటీఆర్ అంటున్నాడు. ఉన్న టీవీలన్నీ మీచుట్టపోల్లవే కదా? మాకేమైనా టీవీ ఉందా? పేపర్ ఉందా? సాయంత్రం సేద దీరడానికి జూబ్లీహిల్స్‌లో సినిమావాళ్ల గెస్ట్‌హౌసలు ఉన్నాయా? మా కార్యకర్తలు కష్టపడి నిలబడి పోరాడితే మాకు ఈ అధికారం వచ్చింది. మీరు చేసే తప్పుడు పనులను మా కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టారు. మాకు ఏ ట్యూబ్ అవసరం లేదు. చివరికి దివాళా తీసి యూట్యూబ్ చానల్ పెట్టుకుంటామంటున్నాడు. అలాగే కృష్ణానగర్‌లో బ్రోకర్ దందా కూడా పెట్టుకో. రెండు కలిస్తే బాగానే నడుస్తాయి. తెలంగాణను దోచుకుంటే ప్రజలు చెప్పుతో కొట్టారనే విషయం వారికి అర్థం కావడంలేదు. మీరు పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకు తింటే.. ప్రజలు కాంగ్రెసను అధికారంలోకి తీసుకువచ్చారు. కేంద్రంలో బీజేపీతో బీఆర్ఎస్ కలిసే ఉంది. కానీ, ఇద్దరూ కలిసి నాటకాలాడుతున్నారు. మీ నాటకాలు తెలంగాణ ప్రజలకు అర్థం కావా? అల్లం బెల్లంలాగా అలయ్ బలయ్ చేసుకుంటున్నారు. చీకట్లో కలిసిపోతూ పగలు కొట్టుకుంటున్నట్లు నటిస్తున్నారు. వారి మధ్య చీకటి ఒప్పందం లేకుంటే కేటీఆర్‌ను సీఎంను చేస్తానని కేసీఆర్ మోదీ వద్ద ఎందుకు ప్రతిపాదన పెట్టారు? ఆయనేమైనా వీరి కుటుంబ పెద్దా? కుల పెద్దా? గుజరాత్ మోడల్ అంటే ఏంటి? పదేళ్లపాటు ప్రధానమంత్రిగా మోదీ లేరా? పేదలందరికీ ఇళ్లు ఎందుకు కట్టలేదు? గుజరాత్ మోడల్ అంటే ఊర్లోవాళ్లను తగలబెట్టడం, ప్రభుత్వాలను పడగొట్టడం, ఇతర రాష్ట్రాలకు వచ్చే కంపెనీలను గుజరాత్‌కు తరలించడం, మాట వినని వాళ్లను జైల్లో పెట్టడం, ఈడీని, ఇన్‌కమ్ ట్యాక్స్, సీబీఐను ఉసికొల్పడమేనా? రైతులకు రెట్టింపు ఆదాయం ఇస్తామని చెప్పి ఢిల్లీలో రైతులను కాల్చి చంపుతున్నారు. ఇక్కడ నుంచి బీజేపీ తరఫున పోటీ చేస్తున్న మనిషి మంచోడే కానీ.. ఆయన పార్టీ సక్కగ లేదు. ఆయనే చెప్పాడు ఈ పార్టీలో ఏదో ఆశించి చేరితో అలా జరగడం లేదని. అందుకే ఆయనకు ఓటు వేసి దండగే. అత్యధిక మెజారిటీతో కాంగ్రెసను గెలిపించాలి" అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మల్లు రవి, ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి, టి.జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

జనజాతర సభకు భారీగా జనం

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 27: పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చేవెళ్లలో మంగళవారం 'జన జాతర' పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభ విజయవంతమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రంగారెడ్డి జిల్లాలో మొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. కాంగ్రెస్ హామీలైన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకాలను చేవెళ్ల బహిరంగ సభలో ప్రారంభించాల్సి ఉండగా.. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి కోడ్ అమల్లోకి రావడంతో వీటిని సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల సభకు వచ్చారు. ఈ సభలో సీఎం రేవంత్‌రెడ్డి 40 నిమిషాలపాటు చేసిన ప్రసంగం పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. కాగా, సీఎం రాక నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా పోలీసులు ఆంక్షలు విధించడంపై విమర్శలు వచ్చాయి. దారిపొడవునా షాపులు బంద్ చేయించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

# 1న చలో మేడిగడ్డ

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చింది.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకో వాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నా యం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, బడులు కట్టొద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తు న్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్లామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దళం వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తా మన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసీ గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ మీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజ్ పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుచెప్పారు.

# ప్రజాహిత యాత్రపై రాళ్లదాడి

(మొదటి పేజీ తరువాయి..)

బీజేపీ నేత బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్ర సిద్దిపేట చేరుకోగా.. అక్కడ కాంగ్రెస్ శ్రేణులకు, బీజేపీ శ్రేణులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామంటూ కాంగ్రెస్ శ్రేణులు వచ్చారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు.. భారీగా మోహరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాహిత యాత్ర క్యాంపు వైపు రాకుండా నిలువరించారు. బీజేపీ నేతలను సైతం ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు పోలీసులు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి బీజేపీ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, హుస్నాబాద్ బీజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తిని ప్రజాహిత యాత్ర క్యాంపునకు వెళ్లకుండా నిలువరించారు. తమ పార్టీ నాయకుడిని తాము కలిసేందుకు వెళ్తుంటే.. అడ్డుకోవడమేంటని పోలీసుల తీరుపై బొమ్మ శ్రీరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను కూడా ప్రజాహిత క్యాంపువైపు వెళ్లనివ్వడం లేదని పోలీసులు తెల్చి చెప్పారు. ప్రజాహిత యాత్రపై దాడి చేయాలని చూస్తున్న కాంగ్రెస్ శ్రేణులపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మరోవైపు ప్రజాహిత యాత్రకు అడ్డం కులు సృష్టిస్తున్నారని తెలియడంతో అప్రమత్తమైన బీజేపీ శ్రేణులు.. బండి సంజయ్‌కు మద్దతుగా యాత్ర వద్దకు భారీగా తరలి వస్తున్నారు. ఇదిలాఉంటే.. హుస్నాబాద్ నియోజకవర్గం బొమ్మెన పల్లి నుండి రెండోరోజు ప్రజాహిత యాత్రకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. దీంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్రిక్తత కొనసాగుతోంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి నుంచి రెండోరోజు ప్రజాహిత యాత్ర ద్వారా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కు ఇవాళ బండి సంజయ్ చేరుకోనున్నారు. యాత్రను అడ్డుకునేందుకు పట్టణ శివారులో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇదే సమయంలో బండికి స్వాగతం పలకడానికి బీజేపీ శ్రేణులు అక్కడికి భారీగా చేరుకున్నాయి. డౌన్ డౌన్... ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల ప్రతి నినాదా లతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. ప్రజాహిత యాత్ర క్యాంపు వైపునకు కాంగ్రెస్ కార్యకర్తలు రాకుండా, అలాగే బీజేపీ కార్యకర్తలను,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తిని కూడా ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కరీంనగర్ జిల్లా చిగు రుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ శివారులో.. హుస్నాబాద్ మండలం రాములపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠా యించి నిరసన తెలిపారు. సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశా రు. కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# మూడు చోట్ల ఫార్మా విలేజెస్

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి 27:

తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్-2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతినిధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా-2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా - 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు. జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు.

# త్వరలో మెగా డీఎస్సీ

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి27:

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నిర్వహించిన'జనజాతర' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన మాదిరి పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో అణిచివేతకు గురైన అందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో ఎందరో కార్యకర్తలు శ్రమ, రక్తం ఉందన్నారు. కార్యకర్తల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. వాళ్ల రుణం తీర్చుతానని టైమ్ వచ్చిందన్నారు. సోనియా గాంధీ సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణకు వచ్చి ఆరు గ్యారంటీలు మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు కీలక హామీ అమలు చేసి చూపించామన్నారు. ఇప్పుడు మరో రెండు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఇచ్చిన మాటను సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఏనాడు తప్పలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరికన తెలంగాణను కోట్లాది ప్రజల ముఖాల్లో చిరునవ్వు కోసం చిరునవ్వు నింపారని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇవాళ్ల పేద ప్రజలు సైతం పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకుంటున్నారని అన్నారు. పేదల గురించే కాదు.. నిరుద్యోగుల గురించి కేసీఆర్ ఏనాడూ ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం తన కుటుంబ సభ్యులకు మాత్రమే అందరికీ ఉద్యోగాలు ఇప్పించుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 25వేల మందిరికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ వేసి భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.పోరాటాల నేపథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అభయ హస్తం మాటను సోనియా గాంధీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు పక్కకు పెట్టి ఈ ప్రాంతానికి నీళ్లురాకుండా చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ్మిడి హట్టి వద్ద కట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద కట్టారన్నారు. నిపుణులు ,ఇంజనీర్లు వద్దంటున్న మేడిగడ్డ వద్ద కట్టారన్నారు. అద్భుతంగా కట్టామని చెప్పుకుంటున్న కేసీఆర్ చెప్పిన ప్రాజెక్టుకు ఇవాళ్ల పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. గత పాలకులకు రూ. లక్ష కోట్ల నిధులు గోదావరిలో పోసి వృధా చేశారన్నారు.అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేసి చూయించిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు కూడా ఇవ్వలేదన్నారు. ఉన్న ఖజానాను మొత్తం ఖాళీ చేశారరన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు క్రియేట్ చేశారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హస్తంలో ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేస్తామన్నారు. గత పాలకులకు కాంగ్రెస్ వచ్చేది లేదు.. ఇచ్చేదు లేదు అని వెటకారంగా మాట్లాడారన్నారు. ప్రజా బలంతో అధికారంలోకి వచ్చి చూపించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఖజానాలో చిల్లిగవ్వ కూడా లేదన్నారు. ఖజానా ఖాళీ ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. ఆర్థిక క్రమ శిక్షణతో పని చేస్తూ.. నిధులు సమకూర్చుకుని ప్రనజలకు మేలు చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 48 గంటల్లోనే గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని నేడు ప్రారంభించుకున్నామన్నారు. ఈ పదేళ్లలో మోదీ సర్కార్ తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. విభజన హామీలను నెరవేర్చని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.

# తెలంగాణలో బీజేపీకే అత్యధిక ఎంపీ స్థానాలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకే అత్యధిక ఎంపీ స్థానాలు వస్తాయనీ, ప్రజల దీవెనలు, శ్రీరాముని ఆశీస్సులతో 17 ఎంపీ స్థానాల్లో పోటీచేసి గెలుస్తామని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్‌పాండే జోస్యం చెప్పారు. కాకతీయ, భద్రకాళీ క్లస్టర్ విజయ సంకల్ప యాత్ర మంగళవారం ఖమ్మం జిల్లాలోని మధిర, పాలేరు, ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా పలు నియోజకవర్గాల్లో జరిగిన విజయ సంకల్ప యాత్ర సభలలో కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండే, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్తినేని ధర్మారావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు డా.గోంగూర వెంకటేశ్వర్లు (డా.జీవీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పాండే, బీజేపీ జిల్లా నేత డా. గోంగూర వెంకటేశ్వర్లు (డా. జీవీ) మాట్లాడుతూ...తెలంగాణలోనూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో పట్టు సాధిస్తామన్నారు. ప్రధానంగా 17 స్థానాల్లో బీజేపీ పోటీలో ఉంటుందన్నారు. ఎవరితోనూ పొత్తులు ఉండబోవని స్పష్టం చేశారు. అన్ని పార్లమెంటు స్థానాల్లోనూ బీజేపీ బరిలో ఉంటుందన్నారు. సాధ్యమైనన్ని ఎంపీ స్థానాల్లో విజయం సాధించి తీరుతామన్నారు. ఖమ్మంలోనూ కమలం వికసించి తీరుతుందనీ, బీజేపీదే విజయమని వారు జోస్యం చెప్పారు. మోడీ హయాంలో భారతదేశం అన్ని రంగాల్లోనూ పురోగమిస్తోందని వారు అన్నారు. భారత్‌లో అభివృద్ధి, సంక్షేమం రాకెట్ వేగంతో ముందుకెళుతున్నాయన్నారు. దేశంలోని ఒక కోటి మంది పేదల ఇండ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని అన్నారు. అభివృద్ధిలో భారత్ ప్రకాశిస్తోందన్నారు. పేదరికం నిర్మూలనే ద్యేయంగా మోడీ సంస్కరణలు వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. 10కోట్ల మంది మహిళా మణులకు ఉచితంగా ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్‌ను అందించామన్నారు.

డా.జీవీ సారథ్యంలో బోనకల్‌లో అపూర్వ స్వాగతం..

విజయ సంకల్పయాత్రలో భాగంగా మధిర నుండి ఆరంభమైన యాత్ర బోనకల్‌కు చేరుకోగానే డా.గోంగూర వెంకటేశ్వర్లు (డా.జీవీ) సారథ్యంలో భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు యాత్రకు ఘనస్వాగతం పలికారు. యువకులు భారీగా మోటారు సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనంతగా యువత కదిలొచ్చారు. యాత్రలో పాల్గొన్న ముఖ్యనాయకులకు పూల మాలలతో, మేళతాళాలతో ఎదురేగి స్వాగతం పలికారు. పలువురు ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు ర్యాలీలో కదిలొచ్చారు. ఈ సందర్భంగా డా. జీవీ తన సొంత మండలం బోనకల్‌లో జరిగిన సభలో మాట్లాడారు. తమకు ఇంతమంది కదిలొచ్చి స్వాగతం పలికినందుకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. జీవీ మాట్లాడుతూ.. బీజేపీ శ్రేణుల్లో జోష్ చూస్తుంటే ఖమ్మం ఎంపీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని తెలుస్తోందన్నారు. మరోమారు మోడీ..అనే నినాదంతో ముందుకెళదామన్నారు. కమలం పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ బీజేపీకే ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అనంతరం బోనకల్ నుండి ప్రారంభమైన విజయ సంకల్ప యాత్ర కూసుమంచి, ఖమ్మం, ఇల్లందు నియోజకవర్గానికి చేరుకుంది. ఖమ్మంలోనూ బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, ద్విచక్ర వాహన ర్యాలీతో చేపట్టారు. ఖమ్మం నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో జరిగిన బహిరంగ సభలలో కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండేకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణమాఫీపై బహిరంగ చర్చకు రావాలి

మెదక్, కెరటం న్యూస్-ఫిబ్రవరి27:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.34 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని ఎలా సాధ్యమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మంగళవారం నాడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర మెదక్ చేరుకున్నది. ఈ యాత్రలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం జరగాల్సిందే... కానీ ఆటో డ్రైవర్లకు రేవంత్ ప్రభుత్వం ఇస్తామన్న రూ.12 వేల సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో మోదీ సర్కార్ ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.10 లక్షలు ఇస్తుందని వినియోగించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ వచ్చినప్పుడు తాగుడుతో వచ్చే ఆదాయం రూ.10,700 కోట్లు.. నేడు రూ.45 వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. మహిళల కోసం వెంటనే బెల్ట్ షాపులు మూసేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ లక్ష రుణమాఫీ చేయకుండా బోల్తా పడ్డారని అన్నారు. సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్ని డిక్లరేషన్లు ఇచ్చారని ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. ప్రజలు గోల్ మాల్ కారని.. కాంగ్రెస్‌ను గోల్ మాల్ చేస్తారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. దేశబార్డర్‌లో మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్మీలు ప్రశాంతంగా ఉంటున్నారని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే మత కల్లోలాలు జరుగుతాయని ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని విరుచుకుపడ్డారు.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి27:

నేటనుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించ నున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1,521 మంది; ఫ్లయింగ్ స్కాడ్-75 మంది; సిట్టింగ్ స్కాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్య మైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్సెస్సీ లేదా మొదటి ఏడాది హాల్‌టికెట్ నంబరుతో థియరీ పరీక్షల హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండో ఏడాది వారు మొదటి సంవత్సరం లేదా రెండో ఏడాది హాల్‌టికెట్ నంబరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లలో ఫొటోలు, సంతకాలు, ఇతర సవరణలు అవసరమైతే కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి, సరిచేయించుకునే వెసులుబాటు ఉంటుంది.

# మిషన్ భగీరథ కార్మికుల సమావేశం



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఎరుపాలెం మండలం ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ కార్మికుల సమావేశం ఎరుపాలెం మండలం మిషన్ భగీరథ ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు నంద్ర ఆనందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లోమధిర అసెంబ్లీ ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరంపల్లి చంటి మాట్లాడుతూ.. మిషన్ భగీరథ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఐ ఎన్ టి యు సి యూనియన్ అండగా ఉంటుందని వేతన సవరణ ప్రతి నెల ఒకటో తారీకు నుంచి పదో తారీకు లోపు జీతాలు ఖాతాలో జమ అయ్యేవిధంగా ప్రతి ఒక్కరికి ఎస్ ఆర్ ఆర్ రూల్ ప్రకారం మినిమం జీతభత్యం వచ్చే విధంగా అలాగే మిగిలిన వివిధ సమస్యల పట్ల మాట్లాడుతూ అందరికి మన యూనియన్ ఐ ఎన్ టి యు సి కి అండగా మన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మనకు మద్దతుగా ఉన్నారని మన యూనియన్ ద్వారా అందరికీ మంచి జరుగుతుందని మిషన్ భగీరథ కార్మికుల జీవితాల్లో సంతోషాలు వెలుగు చూస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలోమిషన్ భగీరథ జిల్లా నాయకులు తొర్లికొండ శ్రీనివాసరావు,దుద్దుకూరి చిన్నమారేశ్వరరావు,బట్ట కానీ భాస్కరరావు,వినపనూరి సంపత్,బట్టకాని భాస్కర్, లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బారాబత్ వెంకటేశ్వర్లు, చెన్నకేశవాచారి తదితరులు పాల్గొన్నారు

## నేటినుండి ఇంటర్మీడియట్
# పరీక్షలు ప్రారంభం

- ప్రథమ, ద్వితీయ ఇంటర్ పరీక్షలు రాయన్న 551మంది విద్యార్థినీ విద్యార్థులు
- పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 27 దుమ్ముగూడెం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటినుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు 28 వ తేదీ నుండి ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు 29 తేదీ నుండి ప్రారంభం కానుండగా మార్చి 14వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి ఈ పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ పరీక్షా కేంద్రంలో బుధవారం ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలలో 288 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా గురువారం జరిగే ద్వితీయ ఇంటర్ పరీక్షలకు 263 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయమన్నారు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 161 మంది , దుమ్ముగూడెం కస్తూర్బా గాంధీ కళాశాలకు చెందిన 55 మంది, ములకపాడు టెక్నో వోకేషనల్ కాలేజీకి చెందిన 72 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయమన్నారు ద్వితీయ ఇంటర్ కు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 153 మంది దుమ్ముగూడెం కస్తూర్బా గాంధీ కళాశాలకు చెందిన 52 మంది , ములకపాడు టెక్నో వోకేషనల్ కాలేజీకి చెందిన 58 మంది విద్యార్థిని విద్యార్థులు




పరీక్షలు రాయనున్నారు ఈ ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిండట్ ఎల్ వెంకటేశ్వర్లు తెలిపారు విద్యార్థులు పరీక్షలు సజావుగా రాసేందుకు 11వ తరగతి గదులను సిద్ధం చేసారు 15 మంది అధ్యాపకులు ఇన్విజిలేటర్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షా కేంద్రం తరగతి గదులలో విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు త్రాగునీటి ఏర్పాట్లను చేశారు మరుగుదొడ్లు నిర్వహణ పరీక్షా కేంద్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని స్థానిక దుమ్ముగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు పరీక్షలు కాదులే కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటికే హాల్ టికెట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్ గా వెంకటేశ్వర్లు బాధ్యతలు నిర్వహిస్తుండగా డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా కె పవన్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు ఏర్పాట్ల మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు జరిగేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఎటువంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని విజ్ఞప్తి చేశారు




## పలు గ్రామాలలో
# సీసీ రోడ్లకు శంకుస్థాపన

**మధిర, కెరటం న్యూస్ ప్రతి**

మధిర మండలం నిధానపురం, సిరిపురం గ్రామాలలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన మండల ప్రజా పరిషత్ నిధులతో సిరిపురం గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. నిదానపురం గ్రామంలో నిధులతో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎంపిపి మొండెం లలిత, ఎంపీడీఓ, సిరిపురం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, వేమి రెడ్డి రెడ్డి లక్ష్మారెడ్డి, స్థానిక ఎంపీటీసీ నంద్రు కుమారి, మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, నిదానపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ వీరారెడ్డి, షేక్ జాకీర్ హుస్సేన్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, వెంపటి రమేష్, వనమా





పిచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీదిరాల వెంకటేశ్వరరావు, నల్లమల్ల శ్రీను, గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి రోడ్ల పనులను ప్రారంభించారు.

# పెండిగ్ వేతన బకాయిలు చెల్లించాలంటూ

- హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె.
- డైలివేజ్ వర్కర్లు,7 నెలల జీతాలు,ఔట్ సోర్సింగ్ వర్కర్ల 18 నెలలజీతాలు చెల్లించని ప్రభుత్వం
- సిఐటియు. నాయకురాలు కాక సమ్మక్క,ఈశ్వర్,లక్ష్మి తులసి ఆద్వర్యంలో డైలీ వేజ్ వర్కర్లు సమ్మె

**(కెరటం న్యూస్ ఫిబ్రవరి 27 దుమ్ముగూడెం)**

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో (ఇంటర్,డిగ్రీ,పి జి విద్యార్థుల హాస్టల్స్) పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్లకు 18 నెలలు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వంనీ డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో లక్ష్మీ నగరం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల , ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల రేగుబల్లి 2 , దుమ్ముగూడెం గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్ దుమ్ముగూడెం ఇంటర్మీడియట్ కాలేజీ కి చెందిన రెండు హాస్టల్స్ కి చెందిన డైలీవేజి , ఔట్సోర్సింగ్ వర్కర్లు మంగళవారం నిరవధిక సమ్మె చేపట్టారు హాస్టల్ డైలీ వర్కర్ల పెండింగ్ వేతనాలను చెల్లించాలంటూ వర్కర్లు పలు రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించి గత ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు మంత్రులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర అయిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పలువురు మంత్రులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు అయినప్పటికీ అధికారుల్లో గానీ రాష్ట్ర ప్రభుత్వంలో గాని ఎలాంటి చలనం లేదు దీంతో హాస్టల్ డైలీ అవుట్సోర్సింగ్ వర్కర్లు చేసేదిలేక బకాయి వేతనాల కోసం మంగళవారం నుండి ఔట్సోర్సింగ్ వర్కర్లు మరియు డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టారు తమ




రోజువారి విధులకు దూరంగా ఉన్నారు ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు వంటలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది ఇంటర్మీడియట్ విద్యార్థులకు 28వ తేదీ నుండి వార్షిక పరీక్షలు నేపథ్యంలో పరీక్షల సమయంలో సమ్మె చేయటానికి కార్మికులు సిద్ధపడ్డ ప్పటికి ఐటీడీఏ అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి గాని వారి సమస్యలు పరిష్కరించడంలో ఎలాంటి స్పందన లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి పేర్కొన్నారు బకాయి వేతనాలు చెల్లించాలని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కి నాలుగు సార్లు వినతీ పత్రం అందజేశామని గుర్తు చేశారు సమ్మె వల్ల తలెత్తే ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ అధికారులే బాధ్యత వహించాలని తెలిపారు మార్చి నెలలోనే పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరగనున్నాయనీ పరీక్షల సమయంలో సమ్మె చేయటం ఆశ్రమం పాఠశాలలో సైతంవంటలు పూర్తిగా నిలిచిపోనున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని సి ఐ టి.యు డిమాండ్ చేసింది

## మార్చి 5న మధుకాన్‌లో
# చెరుకు క్రసింగ్ ముగింపు

**కెరటం న్యూస్నేలకొండపల్లి 27**

2023- 24 చెరకు క్రసింగ్ సీజన్ కు గాను మార్చి 5వ తేదీన మధుకాను షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రస్సింగును ముగిస్తున్నట్లు ఫ్యాక్టరీ యాజమాన్యం తెలియజేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఫ్యాక్టరీ యాజమాన్యం వారు మాట్లాడుతూ చెరకు ముగింపు తేదీ నాటికి రైతులు తమ తమ కమతాలలోని చెరకును సకాలంలో ఫ్యాక్టరీకి తరలించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 5 తర్వాత ఫ్యాక్టరీకి తరలించకుండా రైతుల కమతాలలో మిగిలి ఉన్న చెరకుకు ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఎటువంటి బాధ్యత ఉండదన్నారు. పై విషయాలను రైతు సోదరులు గమనించి తమ చెరుకును సకాలంలో పూర్తి చేసుకొని ఫ్యాక్టరీ యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

## వైభవంగా మారాయిగూడెంలో సమ్మక్క సారలమ్మ
# వనదేవతల జాతర ప్రారంభం

- పుట్ట మట్టి తీసుకురావడం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మంద మేలుగుటతో ప్రారంభమైన జాతర
- జంపన్న వాగు నీళ్లతో సమ్మక్క సారలమ్మ గద్దెల శుద్ధి

**కెరటం న్యూస్ న్యూస్ దుమ్ముగూడెం ఫిబ్రవరి 27::**

తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామమైన మారాయి గూడెం గ్రామంలో ఆదివాసి గిరిజన వనదేవత లైన సమ్మక్క సారలమ్మ ( మినీ మేడారం ) జాతర వైభవంగా ఘనంగా మంగళవారం ప్రారంభమైంది మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచిన మారాయిగూడెం సమ్మక్క -సారలమ్మ లు కోరిన కోర్కెలు తీరుస్తుందని ఈ ప్రాంత ఆదివాసీల విశ్వాసం ఇంతటి మహిమ గల ఈ తల్లుల జాతర ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో



నిర్వహిస్తారు ఈ జాతర మహోత్సవం మొదటి రోజైన మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవర బాలులు సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మ శాంతమ్మ భక్తులు గ్రామస్తులు సమ్మక్క- సారలమ్మ గద్దెలు నుంచి మేళతాళాలతో ఊరికింపుగా జంపన వాగు కు వెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించి నిండుబిందులతో నీళ్లను తీసుకువచ్చి సమ్మక్క సారలమ్మ గద్దెలను శుద్ధి చేసారు ఈ మొదటి రోజు జాతరలో స్వామివారికి పుట్ట మట్టిని తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో మండమేల ుగుట తో జాతర కార్యక్రమం ప్రారంభం అయింది ఈ సందర్భంగా అనేకమంది మహిళలకు పూనకాలు రాగా సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద. గ్రామస్తులు స్థానికులు ఆదివాసి గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేశారు ఆడి పాడారు జాతర కి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ వారు మా రాయి గూడెం గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో త్రాగునీటి పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆప్కా వీర్రాజు సలీం భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మనో వికాసం పెంపొందించాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఖమ్మం వారి ఆధ్వర్యంలో శిక్షణ మరియు సాంకేతిక అభివృద్ధి కేంద్రం, ఖమ్మం నందు రెండురోజులపాటు అనగా ది 27-2-24 మరియు 28-2-24న ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వసతి గృహ సంక్షేమ అధికారుల కు, వసతి గృహంలో ఉండే పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనగా యుక్త వయసులో వచ్చే సమస్యలు, భావోద్వేగాల నియంత్రణ, సమస్యల నిర్వహణ, పరీక్షల భయం మరియు ఒత్తిడి నిర్వహణ, మానసిక ఆరోగ్యం, స్వీయ హాని, నిరాశ, ఆత్మహత్య ఆలోచనలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఎం సి హెచ్ ఆర్ డి, ప్రాంతీయ ట్రైనింగ్ మేనేజర్ వి ఆనంద్ కుమార్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల సైక్రియాటిస్ట్ డాక్టర్ వి సదానందం, సహాయ సంక్షేమ అధికారులు మరియు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## వజ్ర టీవీఎస్‌ను ప్రారంభించిన మల్లు బట్టి విక్రమార్క
# సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



**వజ్ర టీవీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ గురిపుడి దినేష్**

**కెరటం న్యూస్ న్యూస్**

మధిరలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి వజ్రా టీవీఎస్ ను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందినీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మండల ఎంపీపీ మెండెం లలిత ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్



రెడ్డి,పట్టణ కౌన్సిలర్ కోన దనికుమర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీ కృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ,పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్ బాజీ, పారుపల్లి విజయ్ కుమార్, కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, యన్నం కోటేశ్వరావు,టీవీ రెడ్డి, కోటా దేవిడ్ గొల్ల మందల శ్రీనివాస్, అదిములం శ్రీనివాస్, బోలెద్దు రాజేంద్ర పగిడిపల్లి దేవిడ్ ,వజ్ర టీ.వీ.ఎస్ మేనేజర్ పుట్ట ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితునికి అందించిన ఎస్సై

**(కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి)**

గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన జడ వినోద్ కుమార్ ఈ నెల 16 తారీకున తన ఫోన్ పోయిందని గార్ల పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన ఫోన్‌ను గుర్తించి మంగళవారం బాధితునికి ఎస్సై జీనత్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్‌ఫోన్‌లు, ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని, అంతే కాని వాటిని తమ వద్ద ఉంచుకోవడం నేరమని తెలిపారు. ఈ




సందర్భంగా పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

# కాంగ్రెస్‌వి 420 హామీలు..

➤ విజయ సంకల్ప యాత్రలో బీజేపీ నేత మార్తినేని

(మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసగించిందని బిజెపి నేత మార్తినేని ధర్మారావు విమర్శించారు. మధిరలో ( శ్రీరస్తు ఫంక్షన్ హాల్ దెందుకూరు ) భారతీయ జనతా పార్టీ విజయసంకల్పయాత్ర సందర్భముగా మధిర బిజెపి పార్టీ మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో మార్తినేని ధర్మారావు ( రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ) మాట్లాడుతూ భారతదేశం ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందింది ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంది అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ ఓటు రూపంలో భారతీయ జనతా పార్టీకి మద్దతు పలకాలి. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలందరూ తమ మద్దతు బిజెపి పార్టీకి ఇవ్వాలని కోరారు. పేదలకు నిరంతరం దగ్గరగా ఉండే పార్టీ బిజెపి పార్టీ అని, పేదరిక నిర్మూలన కోసం పాటుపడే పార్టీ బిజెపి అని ఆయన ప్రజలకు తెలియజేశాడు. ఈ విషయం ప్రజలందరూ గమనించాలని కోరారు పేద వర్గాల్లో 82% నరేంద్ర మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల టైం లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చిందని వాటిని అమలు చేయాలని కోరారు. పేదలకు ఇచ్చిన వాగ్దానం రుణమాఫీ, మరియు నిరుద్యోగ భృతి, నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ఏమైందని వాటిని ఎప్పుడు అమలుపరుస్తారని కాంగ్రెస్ పార్టీని అడిగారు. ప్రజల అభివృద్ధి కోసం, మౌలిక వసతుల కోసం నిరంతరం పాటు పడే పార్టీ బిజెపి పార్టీ అన్నారు, రైతుల కోసం వ్యవసాయ ఉత్పత్తుల కోసం రైతులు ఎక్కడైనా అమ్ముకోవటం కోసం, కిసాన్ రైలును ప్రవేశ పెట్టడం జరిగిందని చెప్పారు. అలాగే రైతులు పండించే పంట లు, వాటి గిట్టుబాటు ధరల కోసం ఎం ఎస్ పి ని పెంచడం జరిగిందని, రైతులకు ఎరువులను సబ్సిడీ మీద అందించడం జరుగుతుందని, యూరియాను లిక్విడ్ రూపంలో అందించటం జరుగుతుందని అన్నదాతల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని ఆయన తన ప్రసంగంలో వివరించారు. బిజెపి అభివృద్ధి ఏమిటో అని




తెలియాలంటే, ఏ జాతీయ రహదారిని అడిగిన, దేశంలోని ఏ రైల్వే స్టేషన్ ను అడిగిన అభివృద్ధి అంటే ఏమిటో అవే చెబుతాయని ప్రజలకు వివరించారు ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, నిరంతరం పాటుపడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. మరొక్కసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేస్తే ప్రపంచ దేశాల పక్కన అభివృద్ధి చెందిన దేశంగా మిగిలిపోతుంది. మనం ఎవరికీ తక్కువ కాము. అది నిరూపించుకోవాలంటే ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అభివృద్ధి కోరుకునే వారు ఎవరైనా సరే భారతీయ జనతా పార్టీలోకి రావచ్చు. మేము ఆహ్వానిస్తున్నాం. అని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మార్తినేని ధర్మారావు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,బిజెపి మదిర నియోజకవర్గ ఏలూరు నాగేశ్వరరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి విజయరాజు, చిలివేరు సాంబశివరావు, కొప్పు రావూరి రామయోగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు



## వైరా మున్సిపాలిటీలో రాష్ట్రంలోనే అధిక ఇంటి పన్నులు...

➤ రూ.98 లక్షల నుంచి మూడు కోట్ల రూపాయలుకు టార్గెట్ పెంచిన ప్రభుత్వం...

➤ ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి...

➤ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు...

వైరా, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రం లోనే వైరా మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు భారం ఎక్కువ ఉందని ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ 98 లక్షల రూపాయలు నుంచి 3 కోట్ల రూపాయలు పన్నులు టార్గెట్ నిర్ణయం ఎలా చేశారు అని ప్రశ్నించారు, ఇంటి పన్నులు చూసి ప్రజలకు గుండె పోటు వస్తుంది అని అన్నారు, ఒకే మాదిరిగా ఉన్న నివాసాలకు 500 నుంచి 5000 వరకు బ్రహ్మణపల్లి బోడేపూడి కాలనీ, గండగలపాడు, లాలాపురం నిరుపేదలు నివాస గృహాలలో కొన్ని కుటుంబాలు కు ఐదు వేల రూపాయలు నుంచి పది వేల రూపాయలు ఇంటి పన్నులు జెనరేట్ అయింది అని గత సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించిన వారికి కూడా అదనపు చార్జీలు భారం వేస్తున్నారు అని రాంబాబు తెలిపారు వైరా మున్సిపాలిటీ 2018 లో నూతనంగా ఏర్పడిన సమయంలో ఐదు సంవత్సరాలు ఇంటి పన్నులు పెరగవు, అదనపు భారం ఉండదని ప్రభుత్వం ప్రకటించి నేడు ప్రభుత్వం ఇష్టానుసారంగా పన్నులు భారం ప్రజలపై వేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు పాల్గొన్నారు



## వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు నూతనంగా ప్రభుత్వం నుంచి ఇవ్వబడిన డెస్క్ టాప్ కంప్యూటర్ నీ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా, కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో జిల్లా కలెక్టర్ చొరవతో, ఇప్పటికే చాలా వసతిగృహాలకు కంప్యూటర్లు ఇవ్వడం జరిగిందని త్వరలోనే జిల్లాలోని మిగతా వసతి గృహాలకు కంప్యూటర్లు పంపిణీ చేసి విద్యార్థులకు మరియు ఆఫీస్ అవసరాలకు అందుబాటులో ఉంచుతామని, అదే విధంగా అన్ని వసతి గృహాలకు ప్రింటర్స్ కూడా అందజేస్తామని,. వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విజ్ఞానాన్ని సంపాదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ (ఎల్ డి ఎం) శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల శాఖ డిస్టిక్ మేనేజర్ అజయ్ కుమార్, ఎస్బిఐ మేనేజర్ రవీందర్, వసతి గృహ సంక్షేమ అధికారులు కోటపాటి రుక్మారావు, ఎస్.వెంకట్ రెడ్డి, మరియు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.



## ఆజాద్ చంద్రశేఖర్‌కు ఘన నివాళులు

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండలం మద్దివంచ గ్రామంలో ఆజాద్ చంద్రశేఖర్ 93వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్ యు, పివైఎల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు మండల ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, పి వై ఎల్ జిల్లా నాయకులు గౌని భద్రయ్య మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, భారత ప్రజల విముక్తి కోసం పోరాడిన విప్లవ వీరుడు కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ అని, చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో యువతరం మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వ సంస్థలన్నీ పెట్టుబడిదారీ వర్గానికి నిలువునా ప్రధాని నరేంద్ర మోడీ కట్టబెడుతున్నారని,ఈ దేశంలో నిరుద్యోగ




సమస్య రోజురోజుకు పెరుగుతుందని నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా, మత విద్వేశాలను రెచ్చగొట్టే విధంగా మోడీ పరిపాలన కొనసాగుతోందని దేశంలో మతోన్మాదం, హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా నేటి దేశ యువత ఉద్యమం చేయాలని, ఈ దేశం కోసం అమరుడు ఆజాద్ చంద్రశేఖర్ ప్రాణాలర్పించారని అదే స్ఫూర్తితో ఉద్యమించాలని దేశంలో రోజురోజుకీ మహిళల మీద దాడులు, మైనార్టీల మీద దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలపై యువత సమరశీల పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె బాబురావు, పి వై ఎల్ నాయకులు గౌనీ మల్లేశం, మైబోలి,కె. శ్రీను, కె. వెంకన్న, వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు...



## గార్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ఎంపీ కవితకు వినతి పత్రం అందజేత



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండలం సీతంపేట గ్రామానికి శ్రీమతి మాలోత్ కవిత (%పీ% )తన అత్తగారి గ్రామం సీతంపేటకు విచ్చేసిన సందర్భంగా గార్ల రైల్వే స్టేషన్ నందు శాతవాహన లేదా ఇంటర్సిటీ ట్రైన్ నిలుపుదల చేయాలని, గార్ల రైల్వే స్టేషన్ నందు అత్యధికంగా రెవిన్యూ ఉన్నందున అప్డేట్ చేయాలని, ప్లాట్ఫారాలపై డిస్ప్లే ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలపై మెమోరాండం గార్ల మండల పలు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు కలిసి వివరించిన దృశ్యం, గార్ల రైల్వే స్టేషన్ సమస్యలపై, అనేకసార్లు తన దృష్టికి తీసుకు వస్తున్నారని, వీలున్నంతవరకు పరిష్కారానికి కృషి చేస్తానని త్వరలోనే రైల్వే అధికారులను సంబంధిత మంత్రివర్యులు కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. వీటితోపాటు రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు సీతంపేట గ్రామ పెద్దలు, గార్ల మండల ప్రముఖ రాజకీయ సీనియర్ నాయకులు, గట్టు రామచంద్రరావు, బిఆర్ఎస్ శ్రేణులు, సీతంపేట గ్రామస్తులు తదితరులు వెంట ఉన్నారు.



## మంత్రి తుమ్మల పై తప్పుడు ప్రచారం సరికాదు

డిసిసిబీ చైర్మన్ దొండపాటి

ఖమ్మం కెరటం న్యూస్

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై తప్పుడు ప్రచారం సరికాదని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం - బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర రావు అన్నారు మంగళవారం బ్యాంకులోని తన ఛాంబర్ లో డిస్క్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బ్యాంక్ బ్రాంచ్ ల నుండి మంజూరు కాబడిన అన్ని రకముల రుణములను రికవరీ చేయవలసిన బాధ్యత బ్రాంచి మేనేజర్లదే అని, రికవరీ చర్యలలో భాగంగా బ్యాంకు నుండి తీసుకొని చర్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేవలం బ్యాంక్ లను మోసం చేసి, నకిలీ పత్రములు సమర్పించి ఋణాలు పొందిన వారి పై కటినమైన చర్యలు తీసుకోవాలని చెప్పారే తప్పా చిన్నా సన్నకారు రైతులనుంచి ఋణ వసూళ్ళ విషయములో ఇబ్బం దులకు గురి చేయవద్దన్నారు అని తెలియజేస్తూ. ఋణ వసూళ్ళ విషయములో తుమ్మల పేరు వాడుటను తీవ్ర ముగా ఖండించారు. సంఘాల యొక్క పరిస్తితి వివరించి ఋణ వసూలు చేయవలసినదిగా ఆదేశించారు మరియు బ్యాంకు నుండి మంజూరు కాబడిన అన్ని రకముల రుణములను బ్యాంక్ నిబంధనలను అనుసరించి మాత్రమే రికవరీ చేయాలని అంతేకానీ ప్రభుత్వ పెద్దల పేరును దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బ్యాంక్ సీఈఓ మాట్లాడుతూ రికవరీ చర్యలు సజావుగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యతగల మేనేజర్లు రూల్స్ లోబడి పనిచేసి బ్యాంక్ ఎన్ పీ ఏ ను తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని అదేశించారు.



## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

పాలేరు, కెరటం న్యూస్

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# అతి త్వరలోనే ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్



➤ కేంద్ర మంత్రి మహేంద్ర నాథ్ పాండే

➤ ఖమ్మం జిల్లా విజయ సంకల్పయాత్రలో పాల్గొన్న బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

విజయ సంకల్ప రథయాత్రలో భాగంగా జిల్లాకు విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ- భద్రాద్రి రామయ్య నుండి ఓరుగల్లు భద్రకాళి అమ్మవారి వరకు చేపట్టిన భద్రకాళి - కాకతీయ క్లస్టర్ యాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశ కీర్తి, ప్రతిష్ఠలు ఇనుమడించాయని , 2027 వరకు భారత్ ప్రపంచ ఆర్థిక శక్తి గా ఎదుగుతుందని ప్రపంచ ఆర్థిక వేత్తలు చెప్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందించిందని స్పష్టం చేశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 25 కోట్ల మంది పేదల ఆర్థిక, స్థితిగతులను మార్చి జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. విజయ సంకల్పయాత్రలో పర్యటిస్తున్నప్పుడు ఈ దేశానికి నరేంద్ర మోడీ అవసరమని ప్రజలు చెప్తున్నారని ఆయన అన్నారు. 400 పైగా సీట్లతో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణలో 17 సీట్లలో బీజేపీని గెలిపించాలని ప్రజలకు



పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు గారు, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరీ రామ లింగేశ్వర్ రావు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, తదితరులు ఇందులో పాల్గొన్నారు.

**విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి పాండేతో కలిసి పాల్గొన్న తాండ్ర వినోద్ రావు**

దేశాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీని గెలిపించాలని కేంద్ర మంత్రి మహేంద్ర నాథ్, బీజేపీ నేత పాండే కోరారు. మంగళవారం నాడు ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్లో బీజేపీ విజయ సంకల్ప యాత్ర రోడ్ షో జరిగింది. అయోధ్య రామాలయం నిర్మాణానికి ఆనాడు ప్రజలు ఉద్యమం చేశారని అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించాలన్నది ప్రజల ఆకాంక్ష అని చెప్పారు. అయోధ్య

రామమందిర నిర్మాణంలో తన ప్రయత్నం విజయవంతం కావాలని మోడీ తొమ్మిది ప్రాంతాల్లో పూజలు చేసి ఆలయ నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. మిగతా పార్టీలు ఈరోజు కుటుంబ పాలన కోరుకుంటే నరేంద్ర మోడీ ప్రజలకు సేవకుడిగా ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భద్రాచలం, మధిర రైల్వే స్టేషన్ కోసం కేంద్రం నిధులు ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. నిబద్ధత, నిజాయితీగా పనిచేసే నాయకుడు మోడీ అని, మరోసారి ఆయన్ని గెలిపించుకోడానికి బూత్ లెవెల్లో పనిచేయాలని బీజేపీ శ్రేణులకు మహేంద్ర నాథ్ పాండే సూచించారు. ఈ యాత్రలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరీ రామ లింగేశ్వర్ రావు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.